# <u>ప్రచార డయరీ – ఏప్రెల్ 28, 2014</u>

**అరుణ్ జైట్లీ**

(రాజ్య సభ ప్రతిపక్ష నాయకులు)

నరేంద్ర మోడీకి ఓటు వేసినవారు సముద్రములో మినిగిపోతారు అన్న డాక్టర్ ఫరూక్ అబ్దుల్లా గారి వ్యాఖ్యలు అందరూ ఖండించ దగినవి. అది మెజారిటీ అభిప్రాయానికి డాక్టర్ అబ్దుల్లా గారికున్న చులకనను చాటుతున్నది. ఫరూక్ గారు అనుకొంటున్నట్టు భారతదేశం మతసామరస్యానికి ప్రతీక, మతపరమైన రాజకీయాలను ఆమోదించదు.

భారత దేశములో మత సామరస్యం పూర్తిగా విఫలమైన స్థలము ఏది? దేశంలో పలు ప్రాంతాలలో చదురుమదురు, దౌర్భాగ్యపు సంఘటనలు జరిగాయి. కానీ భారత సమాజం నిలదొక్కుకోగలదు అని నిరూపించింది, అటువంటి పరిస్తితుల నుండి వెంటనే కోలుకొని, సాధారణ పరిస్తితులకు వచ్చింది. భారత దేశములో మత సామరస్యం పూర్తిగా విఫలమైన రాష్ట్రం ఫరూక్ గారి సొంత రాష్ట్రం, కాశ్మీరు మాత్రమే. భారత దేశములో ఎక్కడైనా ఒక జాతిని నిర్మూలించడం జరుగుతుంది అంటే అది కాశ్మీరులో మాత్రమే జరుగుతున్నది, కాశ్మీరీ పండిట్ లను రాష్ట్రము నుండి తొలగిస్తున్నారు. భారత దేశం ఎప్పటికీ మతతత్వ రాజకీయాలను ఆమోదించదు. కాశ్మీరు కూడా మతతత రాజకీయాలను ఆమోదించదు అని చెప్పడాన్ని నేను సంతోషిస్తాను. కానీ కాశ్మీరు కాశ్మీరీ పండిట్ల మరలా రాష్ట్రానికి వచ్చి అక్కడే ఉండిపోవడాన్ని ఆహ్వానించగలదా?

భారత దేశం ఓటేసి నరేంద్ర మోడీని ప్రధాన మంత్రిని చేస్తుంది. దానివలన ఎవ్వరూ సముద్రములోకి దూకాల్సిన అవసరము లేదు. కానీ ఫరూక్ గారు, ఆయన పార్టీ మాటలురాని ప్రేక్షకుల్లా ఉండిపోతే, కాశ్మీరీ పండిట్లు వారి గూటికి చేరలేకపోతే, ఆయన, పశ్చాత్తాపముతో నయినా, దాల్ సరస్సులో ఒక మునక వేయాలి.

## <u>శ్రీమతి వాడ్ర గారి పదజాలం</u>

తను ఎవ్వరికీ భయపడనని శ్రీమతి వాద్ర గారు ప్రకటించారు. బీజేపిని ఆమె “భయభ్రాంతులకు లోనైన ఎలుకలతో” పోల్చారు.

కుటుంభ సభ్యులు ఎన్నికల్లో అభ్యర్ధులకు సహాయపడ వచ్చు. అభ్యర్ధి ఎన్నో పనుల్లో తలమునకలయి ఉండవచ్చు. వారి కుటుంబము ఎన్నికల కార్యాలయములోనో, లేక ప్రచారములోనో అభ్యర్ధి లేని లోటును పూరించవచ్చు. కానీ కుటుంబ సభ్యులు ఎక్కువ మర్యాదగా వ్యవహరించాలని సూచిస్తారు, వారు పార్టీ కార్యకర్తలపై అజమాయిషీ చలాయంచరాదు కూడా. వారు ప్రత్యర్ధులను అగౌరవ పరిచే విధమైన వ్యాఖ్యలు చేయరాదని కూడా వారికి సలహా ఇస్తారు.

శ్రీమతి వాద్ర ఆమె వ్యాఖ్యల ద్వారా రాజకీయ సంభాషణను దిగజార్చింది. చాలా తీవ్రమైన వ్యాఖ్యలను కూడా చాలా గౌరవంగా చేయగలిగిన సౌలభ్యాన్ని భాష కల్పిస్తుంది.

వారు ఎవరికీ భయపడ నవసరము లేదని వాద్రలు చెప్పడం సమంజసమే. వాళ్ళు చట్టానికి మాత్రమే భయపడాలి. వాద్రలు ఎంత ఎత్తున ఉన్నప్పటికీ, చట్టం వారికంటే ఎత్తులోనే ఉంటుంది. చట్టం ఎవరినీ విడువడు, వారు ధనవంతులు కానివ్వండి, పేరు ప్రఖ్యాతులు గాంచిన వారు కానివ్వండి, బంధువులను కానివ్వండి. మా కుటుంబ సభ్యులెవరైనా నా ప్రత్యర్ధులను ఎలుకలో లేక పాములో అని పిలిస్తే, నేను తప్పకుండా చాలా చింతిస్తాను.

✵✵✵✵✵